**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.14.02.2022.**

# బ్లేడ్ బ్యాచ్ వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, విజయవాడ నగరాన్ని సురక్షిత మరియు నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారి ఆదేశాల మేరకు విజయవాడ పోలీసులు పలు శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ది.14.02.2022వ తేదీన విజయవాడ నగరంలోని నార్త్ డివిజన్ పరిధిలో గల నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లేడ్‌తో చేతులపై కోసుకున్న 40 మందిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గుర్తించి, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణమూర్తి మరియు శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ గార్లు వారి సిబ్బందితో కలిసి రాధా నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లోని గ్రౌండ్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్త్ డివిజన్ ఇన్‌చార్జ్, ఏ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు గారు పాల్గొనడం జరిగింది.

వీరిలో కుటుంబ కలహాలు మరియు వివిధ సమస్యల కారణంగా, ప్రేమించిన అమ్మాయి గురించి కోసుకునే వారు కొందరు అయితే, మరి కొందరు నేరాలు చేయాలనే ఉద్ధేశ్యంతో బ్లేడ్‌తో బెదిరించేవారుగా గుర్తించి వారికి సైకాలజిస్టు డా॥ శంకర్, డా॥ భార్గవ్ గార్లతో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణమూర్తి మరియు శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ గార్లు మాట్లాడుతూ...వారిని నేరప్రవృత్తిని మార్చుకుని మంచిమార్గంలో నడవాలని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేర ప్రవృత్తిని మార్చుకోని వారిని ఉపేక్షించకుండా నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యువకులు మత్తుకు బానిసలై తమ యొక్క విలువైన భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, దాని వలన మీ భవిష్యత్తు మరియు మీ భార్యపిల్లల భవిష్యత్తు ఏమౌతుందో గుర్తు చేసుకోవాలని, మీ యొక్క పూర్తి సమాచారం సేకరించడం జరిగిందని, ఇప్పటికైనా మీరందరూ సత్ప్రవర్తనతో మెలిగి మంచి నడవడికతో ఉండాలని, మీ పైన నిరంతరం పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఇనస్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్ గారు, నున్న ఇనస్పెక్టర్ శ్రీ హనీష్ గారు టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ.లు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

--xx--